# దేవుని జాతీయ రాజ్యము

## God's Nation

### ఉపోద్ఘాతము

ఇశ్రాయేలీయుల చరిత్రకు సంబంధించిన జ్ఞానము, పాతనిబంధన చదువు చుండగ బైబిలు విద్యార్థులు దేవుని రాజ్యముతో శృతి కలిసియుండునట్లు సహాయపడు తుంది. దేవుని రాజ్యముతో శృతికలిసియుండుట క్రైస్తవులకు అవశ్యకము ఎందుకంటే, మనము దేవునిరాజ్యము నుండి దేవుని వేరుపరచలేము (నిర్గమ. 19:5, 6; 1 సమూ. 8:6; 1 దిన. 28:5; కీర్తన. 103:19; లూకా 4:43). ప్రజలందరు దేవునిరాజ్యములోనో లేక సాతాను రాజ్యములోనో పౌరసత్వము కలిగిఉంటారు (లూకా 18:15-17; అపొ. కార్య. 19:8; 26:18; ఎఫెసీ. 1:14; 2:1-3). పాతనిబంధన కథలలో ప్రజల హృదయ ములు మనస్సులపై ఆయన రాజ్య జీవితమును ముద్రించుటకు దేవుడెలా చూచినాడో తెలిసికొనుట ఈ పాఠము యొక్కగురి. అది ఎలా జరిగినదను దానిని గూర్చిన వివరణ క్రిందివ్వబడినది.

> *కాబట్టి, ఇశ్రాయేలూ, నీ దేవుడైన యెహోవాకు భయపడి ఆయన మార్గములన్నిటిలో నడచుచు, ఆయనను ప్రేమించి, నీ దేవుడైన యెహోవాను నీ పూర్ణ మనస్సుతోను నీ పూర్ణ ఆత్మతోను సేవించి, నీ మేలు కొరకు నేడు నేను నీ కాజ్ఞాపించు యెహోవా ఆజ్ఞలను కట్టడలను అనుసరించి నడుచు కొందునను మాట కాక నీ దేవుడైన యెహోవా నిన్ను మరి ఏమి అడుగుచున్నాడు? చూడుము; ఆకాశము, మహాకాశము, భూమియు, అందున్నదంతయు నీ దేవుడైన యెహోవావే. ద్వితీ.10:12-14*

ఈ వరుస పాఠములు, క్రైస్తవులు తమ కొరకు తాము బైబిలు చదువుకొనుటకు సహాయ పడునట్లు రూపొందించబడినవి. క్రైస్తవులు ఇతర క్రైస్తవులకు బోధించవలెనను నది దేవుని చిత్తము; అయితే, క్రైస్తవులందరూ తన వాక్యము ద్వారా దేవుడు మనతో మాట్లాడుట వినవలెనను గురి పెట్టుకొనవలసియున్నది (1 కొరింథీ. 2:4, 5). తన కొరకు ఇశ్రాయేలీయులతో మాట్లాడుటకు దేవుడు ప్రవక్తలను పంపియున్నాడు. ఇశ్రాయేలీయులకు మొదట నోటిమాటగా చెప్పబడి, తరువాత సాహిత్యరూపములో ఇవ్వ బడినది. పరిశుద్ధాత్మ చేత ప్రేరేపించబడిన సాహిత్యము ద్వారా దేవుడు మనతో మాట్లాడుచున్నాడు (1 థెస్స. 2:13). ఆ విధముగా ఈ దైవ సాహిత్యమును యోగ్యమైన విధానములో చదువుట క్రైస్తవులకు తగియున్నది. ప్రస్తుత లోక జనాభాలో అధిక శాతము పత్రికలు, కథలు చదువు సామర్థ్యము కలిగిఉన్నారు; కొందరు పద్యభాగము కూడ సరిగా చదువగలిగి యున్నారు. ఒక విచిత్రమైన సంగతేమంటే, బాగా విద్యాధికు లైన క్రైస్తవులు కూడ లేఖనముల భావమేమో ఇతరులు వారికి చెప్పాలని కోరుకొంటారు. తమ జీవితములలో "అమూల్యమైన ముత్యము"ను వెదకు వారి మధ్య ఇది అనవసరమైన విభజనను, అక్కరలేని పథకాలను పెంచిపోషిస్తుంది (మత్తయి 13:45). సత్యమునుసరించి జీవించువారికి బైబిలులో సత్యము కనిపిస్తుంది (యోహాను 7:16, 17). దేవుడు భౌతిక ఇశ్రాయేలు రాజ్యమును ఎలా, ఎందుకు రూపించినాడో తెలిసికొనుట ఈ పాఠముయొక్క గురి. ఆయన నిబంధనల యందు విశ్వాసముగల ప్రజలలో ఆయన రాజ్యమును నిర్వహించుటకు అబ్రాహాము సంతానమైన యాకోబు ద్వారా దేవుడు వాగ్దానము చేసిన దేశము, దేవుని మరియొక ఆధారపద్ధతియైయున్నది.

### పాఠము

దేవుడు మరియొక ప్రత్యేకమైన నూతన రాజ్యమును నిర్మించినాడు. అబ్రాహాము సంతానములో అధిక భాగము దాని పౌరులైయున్నారు. బైబిలు కథలు ఇశ్రాయేలు జాతిపై నొక్కి చెప్పబడినప్పటికి; వ్యక్తులలో దేవుని రాజ్యమును కనుగొనుటకు మన మింకా "నాలుగు విషయముల పద్ధతిని" అన్వయించవలసియున్నది. ఏడవ పాఠము నుండి తీసికొనబడిన సంగ్రహము క్రిందున్నది.

1. సర్వశక్తుడైన దేవునియొక్క ప్రసన్నత ఈ కథనందున్నది. కృపద్వారా "తన స్వకీయ సంకల్పము"ను నెరవేర్చుటకు ఆయన చూస్తున్నాడు 2 తిమోతి 1:9, 10.
2. సర్వశక్తుడైన దేవుని ద్వారా స్త్రీ, పురుష శరీరములలో ఆయన పోలికలో ఉన్న ఆత్మతో సృష్టింపబడిన "జీవాత్మలు," వారి సహజ అవసరతల కొరకు సంతృప్తిని వెదకుచుఉన్నవి (ఆది. 1:27; 2:7; గలతీ. 3:28).
3. "దేవుని రాజ్యము మీ మధ్యనే ఉన్నది" (ఇంగ్లీషులో మీలోనే) అని యేసు ప్రకటించినట్లుగా, లోపలినుండి బయటకు వెళ్ళు ఆత్మీయ ఎదుగుదల క్రమము, జీవాత్మలలో ఒక స్థాయిలో ప్రత్యక్షపరచబడవలెను. లూకా 17:21; మార్కు 4:26-29; అపొ. కార్య. 20:25; 1 కొరింథీ. 3:7-9.
4. సాతాను శక్తి, ప్రతికూలముగా ఉండి, ప్రజలు దేవుని నిబంధనను మీరునట్లు చేస్తుంది. 1 దిన. 21:1.

జాతులన్నిటిని దేవుడు పరిపాలిస్తున్నప్పటికి, మనుష్యులు పాలిస్తున్న రాజ్యము లలో దేవుని రాజ్యపు జీవితము కనుగొనబడదు. రాజులను నియమించు అవకాశము దేవుడు సాతానుకు ఇచ్చినప్పటికి, రాజ్యములన్నిటిపై దేవుని రాజ్యపాలన ఉంటుంది (మత్తయి 4:8). పాతనిబంధనలో దేవుడు రాజులను నియమించినాడు, మరియు త్రోసివేసినాడు. ఒక కారణము, ఇతర దేశముల లోని ప్రజలకు, ఇశ్రాయేలు జాతి ద్వారా దేవుని మహిమను కనుబరచుట ఆయన కోరికయైయున్నది (ద్వితీ. 4:5-8, 32-34; 1 రాజులు 8:60). ఆయనను సర్వశక్తుడైన దేవునిగా అంగీకరించని

ప్రజల, రాజ్యములపై దేవుడు పరిపాలిస్తాడు. బబులోను రాజైన నెబుకద్నెజరు "కష్టతరమైన పద్ధతి"లో ఈ పాఠమును నేర్చుకొనవలసి వచ్చినది (దానియేలు 4:27, 37).

అరణ్యములో నలభై సంవత్సరములు "విశ్వాసము, ధైర్యము" కలిగిన వ్యక్తిగా దేవుడు మోషేను తన కొరకు వాడుకొని యున్నాడు. బానిసలైన ఇశ్రాయేలు సంతాన మును నూతన దేశపౌరులుగా సిద్ధపరచుట ఆయన గురియైయున్నది. నోవహు అతని కుటుంబమునకు దేవుడిచ్చిన అదే ప్రణాళికను ఇశ్రాయేలీయులకు ఆయన నిబంధనలు ఇచ్చియున్నవి. దేవుడిచ్చిన అవసరతలకు తృప్తిని కనుగొనునట్లు దేవుడు ఎల్లప్పుడు ప్రజల కొరకు నిబంధనలను ఇస్తూ ఉంటాడు (ద్వితి. 4:31; 7:12 -15; మత్తయి 6:31-34). వారి శరీర అవసరతలు మరియు ఆత్మ యొక్క ఉన్నతావసరతలైన -మెప్పు, సాధించుట ద్వారా కలుగు ఘనత మరియు మహిమ కొరకు ఆయన ప్రణాళి కలు తృప్తిని ఇచ్చినవి (ద్వితి. 8:17, 18; 1 పేతురు 1:7). అయితే, ఇశ్రాయేలీయులు వాటిని విశ్వాసము ద్వారా అంగీకరించవలెను; ఆ విశ్వాసము దేవుని వాక్యము వినుట ద్వారా కలుగవలెను (ద్వితి. 6:1-9; 11:18-21). దేవుడు విశ్వాసమును కనుగొనినప్పుడు కృపను ఇస్తాడు. కృపతోపాటు మన "జీవిత పెట్టె"లో భాగముగా, ప్రజలు విశ్వాసము కలిగియున్న వస్తువుల నిజస్వరూపమును ఆనందిస్తారు.

లేవీయ యాజకత్వపు పనితో కలిపి ఇశ్రాయేలీయులకు నిబంధనలు ఇవ్వబడినవి. పైన చెప్పిన విషయములతో పాటు, "లేవీయ యాజకత్వము యొక్క ఉద్దే శము" అను గత పాఠములోని సమాచారము మరియు ఒక దేశముగా ఇశ్రాయేలు కొరకు దేవుడు తన మనస్సులో ఏమి కలిగి ఉన్నాడో అర్థము చేసికొనుట. భూమిమీద ఛాయగా ఉండునట్లు శరీర ఇశ్రాయేలు మరియు ఆత్మసంబంధమైన ఇశ్రాయేలు - సంఘము- కొరకు దేవుని పరలోక రాజ్యము సిద్ధపరచబడినది (హెబ్రీ 9:23, 24). దేవుడు ప్రేమపూర్వకమైన కోర్కెతో ఇశ్రాయేలు కొరకు ఏమి చేయాలనుకొన్నాడో తెలిసికొనుటకు దయచేసి ద్వితి. 28:1-14 చదవండి. అది ఇశ్రాయేలు జాతిలో సంభవింపలేదు కాని కొంతమంది హృదయములు, మనస్సులలో సంభవించినది. పాత నిబంధనలో ఆయన ప్రజల యొక్క జీవితములలో దేవుని రాజ్యము కనుగొన బడవలసియున్నది; లేనిచో అది అక్కడలేదు. ఆత్మసంబంధమైన పాలనలో దేవుడు ఏమి చెబుతాడో అదే వాస్తవము. నేడు భూమిమీద మత పాలనలో "వాస్తవమని" పిలువబడే దానిలో అధికశాతము మానవ జ్ఞానముచేత సవరించబడినదే. అది దేవుని రాజ్యముకాదు. యేసు, తన తండ్రియైన దేవుని నుండి కృపను, సత్యమును బయలు పరచినాడు. "కాబట్టి యెవడును మనుష్యులయందు అతిశయింపకూడదు" 1 కొరింథీ. 3:21. పరిశుద్ధాత్మద్వారా దేవుని మనస్సునుండి అపొస్తలుడైన పౌలు పొందినది ఈ సందేశమే (1 కొరింథీ. 2:10-16).

మోషే నెబో పర్వతముపై మరణించిన తరువాత ఇశ్రాయేలీయులను నడిపించుటకు దేవుడు యెహోషువ అను పేరుగల మరొక విశ్వాసము, ధైర్యము గల వ్యక్తిని ఉపయోగించు కొనినాడు (ద్వితి. 34:5, 9). కనానుకు తూర్పు సరిహద్దయిన యొర్దాను నది ఒడ్డునకు వారు వచ్చిన తరువాత ఆయన ఉన్నతమైన నాయకత్వపు పాత్రను ఇచ్చినాడు (యెహోషువ 1:1-5). ఆయన వాడుకొనిన, నోవహు, అబ్రాహాము, మోషే మరియు యెహోషువలాంటి విశ్వాసము, ధైర్యముగల వ్యక్తులలో దేవుని రాజ్య జీవితము ఉన్నదని మనమర్థము చేసికొనియున్నాము. తత్ఫలితముగా, దేవుని పరలోక రాజ్య పరిమాణము భూమిమీద ఈ ప్రజలలోనే కనిపించినది. వాస్తవానికి, ఆయన నిబంధనలలో బయలుపరచబడిన ఆయన చిత్తమునందలి విశ్వాసము ద్వారా జీవించిన ప్రజలందరిలో రాజ్యము ఉన్నది.

అబ్రాహాము, శారాల ఒకే ఒక కుమారుడైన ఇస్సాకు, అతని కుమారుడైన యాకోబు ద్వారా ఒక జాతిని నిర్మించుటకు దేవుడు వాగ్దానము చేసినాడు. అపొ. కార్య. 7:1-53లో స్తెఫను మన కొరకు దేవుని కథను సంక్షేపించియున్నాడు. కనానులో కరవు సంభవించుటను బట్టి, యాకోబు సంతానమును ఐగుప్తునకు మార్చుటకు దేవుడు యోసేపును వాడుకొనియున్నాడు. నాలుగు వందల ముప్పై సంవత్సరముల తరువాత వారినొక జాతి ప్రజలుగా వెనుకకు తీసికొని వచ్చుటకు మోషే ఆజ్ఞాపింపబడి యున్నాడు. ఈ జాతి ఇశ్రాయేలు జాతిగా గుర్తింపబడినది ఎందుకంటే, యాకోబు పేరు ఇశ్రాయేలుగా మార్చబడినది (ఆది. 32:28). ఇశ్రాయేలు అనగా "దేవునితో పోరాడువాడు" అని అర్థము. మాకు ఒక రాజు కావలెనని అడిగిన తరువాత కూడ రాజైన దేవుడు ఇశ్రాయేలుతో పోరాడినాడు (1 సమూయేలు 8:7).

ఒక ప్రత్యేకమైన భూభాగములో "జాతీయ ఏర్పాటు"లో "వాగ్దాన పిల్లల"పై దేవుడు రాజుగా ఉండవలెనని ఎందుకు కోరుకొనినాడు? అని మనమడుగవచ్చును. ఈ ప్రశ్నకు జవాబిచ్చుటకు మనము మరొక ప్రశ్నను అడుగవలసియున్నది: "ఆదాము కాలమునుండి మోషే కాలము వరకు మరణమెందుకు ఏలినది?" మన గత పాఠములో మనమింతకు ముందే సమస్యను గుర్తించియుంటిమి. కుటుంబపెద్దలైన తండ్రులు, ఆయన నిబంధనలలో బయలుపరచబడిన దేవుని చిత్తప్రకారము పిల్లలను నడిపించలేదు. జల ప్రళయపు కథలో మనము సమస్యను గుర్తించియుంటిమి (ఆది. 6:1-3). ఆయన రాజ్యము కొరకు పిల్లలను అభివృద్ధిపరచుటకు దేవుడు నియమించిన సంస్థ కుటుంబము (ఆది. 2:24, 25; మత్తయి 19:1-9). మనుష్యులు కుటుంబ యజమానులు (1 కొరింథీ. 11:3; ఎఫెసీ. 5:22; 6:1-4). యేసు భూమి మీద ఉండగా బోధించి జీవించిన జీవనియమములు, దేవుని కుమారులుగా అభివృద్ధి చెందు మానవుల దృగ్విషయమును వివరిస్తున్నాయి (యోహాను 1:3, 4, 12). దేవుని ఉద్దేశము మరియు మానవ నిర్మాణము ఎప్పుడు

మారదు గనుక ఈ చట్టములు ఎప్పుడు మారవు. ప్రజల ఆత్మీయ జీవితపు స్థాయిని బట్టి వారితో పనిచేయుటకు దేవుడు తన విధానమును సరిచేసికొనియున్నాడు. నోవహు కాలములో భూమిమీద కుటుంబ పెద్దలు నిష్ప్రయోజనమైనవారైనారు. యాకోబు తన కుటుంబపు యజమాని. యాకోబు ఐగుప్తులో మరణించిన తరువాత అక్కడ విడిచిపెట్టబడిన ఆయన కుమారులు తమ కుటుంబములకు యజమానులు. ఆది. 46:8-27 చూడండి. ఐగుప్తులో ఏదో తప్పు జరిగిపోయినది. విగ్రహారాధికులైన పాలకుల క్రింద తన ప్రజలు బానిసలగునట్లు దేవుడు వారిని విడిచిపెట్టినాడు.

"ఎందుకు?" అని మనము అడుగువచ్చును. బానిసత్వము మరియు అనేక తీవ్ర సమస్యల నుండి మోషే ప్రజలను ఎలా విడిపించినాడో మనము చూడవచ్చును. వాటిలో ఒకటి విగ్రహారాధన. ఇశ్రాయేలు; ఇశ్రాయేలు, యూదా రాజ్యములుగా విడిపోయిన తరువాత ఆ రాజుల క్రింద ప్రజల పతనమునకు విగ్రహారాధన కొనసాగింపయినది. దేవుని నిబంధనయందు విశ్వాసము ద్వారా జీవించని ప్రజలనుండి అబ్రాహాము సంతానమును వేరు చేయుట కొరకైన దేవుని ప్రణాళిక "ఇబ్బంది కొలిమి కార్యక్రమము" అయినది. ఆయన సంతానము "లోక సంబంధులు" కాకుండా లోకములో జీవించుటకు తగిన బలము కలిగినవారు కారు. దేవుని రాజ్యపాలన నందలి విశ్వాసము ద్వారా, భక్తిహీన ప్రభుత్వములకు లోబడి జీవించుటకు తగిన శక్తి కలిగినవారు కారు. ఆ విధముగా దేవుడు "నీ సంతానమునకు ఈ దేశమిచ్చెదనని" ప్రణాళిక వేసి అబ్రాహామునకు వాగ్దానము చేసినాడు (ఆది. 12:7; 15:18-21). దేవుని "వాగ్దాన పిల్లలను" రక్షించుటకు భూమి ఒక్కటే సరిపోదు. "అబ్రాహాము నిశ్చయముగా బలముగల గొప్ప జనమగును అతని మూలముగా భూమిలోని సమస్త జనములును ఆశీర్వాదింపబడును" ఆది. 18:18 అని దేవుడు చెప్పినాడు. ఆ విధముగా, క్రీస్తు వచ్చు వరకు-ఈ ప్రత్యేక రాజ్యము ఆత్మీయ విభజన ప్రణాళిక యొక్క భాగమని మనమర్థము చేసికొనియున్నాము. మోషే ఐగుప్తునుండి తీసికొనివచ్చిన ఇశ్రాయేలీ యులు, సాతాను ప్రజల నుండి విభజింపబడినవారై ఉండుటకు వారికి బలమైన భౌతిక సరిహద్దు కూడ కావలెనని దేవుని జ్ఞానమునందు ఆయనకు తెలుసు. లోకము నుండి మనలను ప్రత్యేక పరచుకొనుటకు క్రైస్తవులు అసాధారణమైన ప్రత్యేక ఆత్మీయ సరిహద్దులు కలిగియున్నారు. అది "క్రీస్తునందు" ఉన్నది (కొలొస్స. 3:1-4).

వారి విశ్వాస ప్రవర్తన ద్వారా దేవుని సంతోషపరచిన హెబ్రీ ప్రజల యొక్క జాబితాలో మోషే ఉన్నాడు. పిల్లల కొరకు ఆత్మీయ "జీవిత పెట్టిని" వృద్ధిచేయుటకు తలిదండ్రుల విశ్వాసము యొక్క ప్రాముఖ్యతను మనము ఈ కథలో చూస్తాము.

> *మోషే పుట్టినప్పుడు అతని తలిదండ్రులు ఆ శిశువు సుందరుడైయుండుట చూచి, విశ్వాసమును బట్టి రాజాజ్ఞకు భయపడక మూడు మాసములు అతని దాచిపెట్టిరి. మోషే పెద్దవాడైనప్పుడు విశ్వాసమును బట్టి ఐగుప్తు ధనము కంటె క్రీస్తు విషయమైన నింద గొప్ప భాగ్యమని యెంచుకొని, అల్పకాల పాప భోగము అనుభవించుటకంటె దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించి ఫరో కుమార్తె యొక్క కుమారుడని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు; ఏలయనగా అతడు ప్రతిఫలముగా గలుగబోవు బహుమానమునందు దృష్టియుంచెను. విశ్వాసమును బట్టి అతడు అదృశ్యుడైన వానిని చూచుచున్నట్టు స్థిర బుద్ధిగలవాడై, రాజాగ్రహమునకు భయపడక ఐగుప్తును విడిచిపోయెను. తొలిచూలు పిల్లలను నాశనము చేయువాడు ఇశ్రాయే లీయులను ముట్టకుండు నిమిత్తము అతడు విశ్వాసమును బట్టి పస్కాను, రక్తప్రోక్షణ ఆచారమును ఆచరించెను.*
>
> *హెబ్రీ. 11:23-28*

సాధారణ పిల్లలు ఉండరు; అయినప్పటికి, మోషే కొరకు దేవుడు ప్రత్యేకమైన పనికలిగి ఉన్నాడు. తాను ఇశ్రాయేలీయుడనన్న గుర్తింపును మోషే ఎరిగియున్నాడు. అబ్రాహామువలె అతని "విశ్వాసము సంపూర్ణమగు" వరకు అతడు విశ్వాస పరీక్షను ఎదుర్కొనియున్నాడు (యాకోబు 1:2-4; 2:22; 1 పేతురు 1:7). క్రైస్తవుల విశ్వాసము సంపూర్ణమయినప్పుడు, అతని, ఆమె విశ్వాసము వారి **గుర్తింపునకు** పునాది అవుతుంది. వారి ప్రస్తుత సంతోషము కొరకు మరియు భవిష్యద్ అభివృద్ధి కొరకు యువకుల గుర్తింపు చాలా చాలా ప్రాముఖ్యమైనది. పిల్లల ఆత్మలు దేవుని దగ్గర నుండి వచ్చినవని మరియు అవి దేవుని రాజ్యమునకు చెందినవని తలిదండ్రులు గుర్తించవలసిన అవసరం ఉన్నది. "ఈ చిన్నవారిలో ఒకనినైనను తృణీకరింపకుండ చూచుకొనుడి. వీరి దూతలు, పరలోకమందున్న నా తండ్రి ముఖమును ఎల్లప్పుడు పరలోకమందు చూచుచుందురని మీతో చెప్పుచున్నాను "మత్తయి 18:10 అని యేసు చెప్పినాడు. దేవుని యందు విశ్వాసముగల కుటుంబములో పుట్టుట ద్వారా మోషే దీవింపబడిన వాడైనాడు (రోమా 1:5). తను పుట్టిన పరిస్థితులు అనగా, "జీవిత పెట్టి" పరిస్థితులను అతడు అవకాశముగా తీసికొనినాడు. తరువాత, తన యుక్తవయస్సులో, ఫరో కుమార్తె యొక్క కుమారుడు అనిపించుకొనుటవలన కలిగే భోగములకు మరియు దేవుని కుమారునిగా అభివృద్ధి చెందుటకు అవసరమైన శ్రమల ద్వారా విధేయత చూపుటకు మధ్య కఠినమైన ఎన్నిక చేయవలసి వచ్చినది (హెబ్రీ 12:5, 6). దేవుడు తన పితరులతో చేసిన నిబంధనయందలి విశ్వాసము ద్వారా జీవించుటకు అతడు మంచి ఎన్నికను చేసికొనినాడు. యౌవనులందరు చేయవలసిన కఠిన నిర్ణయమునే అతడు చేసినాడు: కొద్దికాలము పాపభోగములు అనుభవించుట లేక నిత్యము దేవుని కుమారునిగా ఉండుట (2 కొరింథీ. 6:16-18). ఫలితము, మోషే విశ్వాసము అతడు చూపించిన ధైర్యమును పుట్టించినది (ద్వితి. 34:12). న్యాయము, పాపము; తప్పు, ఒప్పు; మంచి, చెడుల మధ్య మంచి ఎన్నిక చేసికొనినప్పుడు విశ్వాసము ధైర్యముగల పిల్లలను పుట్టిస్తుంది.

దేవుడు మోషేలాంటి ప్రజలను వాడుకొనినాడు, "ఇకను ఏమి చెప్పుదును? గిద్యోను, బారాకు, సంసోను, యెఫ్తా, దావీదు, సమూయేలను వారిని గూర్చియు, ప్రవక్తలను గూర్చియు వివరించుటకు సమయము చాలదు" హెబ్రీ 11:32. స్త్రీలు వారు జరిగించిన ధైర్యముగల

చర్యలవలన వారి విశ్వాసమును చూపించిరి. "విశ్వాస మును బట్టి రాహాబను వేశ్య వేగులవారిని సమాధానముగా చేర్చుకొనినందున అవిధే యులతో పాటు నశింపకపోయెను" హెబ్రీ 11:31. "స్త్రీలు మృతులైన తమవారిని పునరుత్థానము వలన మరల పొందిరి. కొందరైతే మరి శ్రేష్ఠమైన పునరుత్థానము పొందగోరి విడుదల పొందనొల్లక యాతన పెట్టబడిరి" హెబ్రీ 11:35. ఇశ్రాయేలును అభివృద్ధిపరచునట్లు ఆయనతో సహకరించుటకు ధైర్యముగల ప్రజలను దేవుడు వాడుకొని యున్నాడు. "మీరు సమస్త దేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. సమస్త భూమియు నాదేగదా. మీరు నాకు యాజకరూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురు" నిర్గమ. 19:5, 6. లేవీయ యాజకత్వపు శాసనములు వారి ఆత్మీయ మరియు న్యాయపరమైన శాసనములు. దేవుడు రాజు, ఆయన ప్రజల కొరకు మోషేకిచ్చిన ధర్మశాస్త్రము ఆయన కోరుకొనిన వారి ప్రవర్తన యొక్క ఆత్మీయ వివరణయైయున్నది (రోమా 7:14; యాకోబు 1:20). వారు ఒక గొప్ప దేశముగా ఒకరితో ఒకరు కలిసి జీవించునట్లు వారి ప్రవర్తనను గూర్చి మరియు ఇతర దేశములకు వెలుగుగా నుండుటను గూర్చి, ధర్మశాస్త్రము ప్రజలకు ఆజ్ఞాపించినది. మన శరీరములు "నీతిసాధనములగునట్లు" రోమా 6:13 దేవుని క్రొత్తనిబంధనలోని జీవనియమము క్రైస్తవుల మనస్సులలో ఆ తరువాత మన హృదయములపై వ్రాయబడినది.

దేవుడు వారి కొరకు చేసిన నిబంధనల యందు విశ్వాసమున్న ఆత్మీయ ప్రజల కొరకు ధర్మశాస్త్రము యొక్క అవసరతలు చక్కగా పనిజేసినవి (మత్తయి 5:17-19; 1 తిమోతి 1:8-11). వారి "ఆత్మల"లో ఏర్పాటు చేయబడవలసిన దానితో వారు గుర్తింపబడునట్లు, అది వారి పాపములను "జీవపు ఊట"గా చేసినది (రోమా 7:9). అది ఇష్టపూర్వకముగా పాపము చేయు పాపులను ఒప్పించి, ఆత్మీయ మరణముతో వారిని శిక్షించినది. ఎఱ్ఱ సముద్రము గుండా దేవుడు తీసికొనివచ్చిన ఇశ్రాయేలీయులు, ఐగుప్తు పాపులుగా ఉన్నారు; అయినప్పటికి, మెల్కీసెదెకు యాజకత్వపు చట్టము వారి పాపములను వారి మీద మోపలేదు (రోమా 5:12, 13). కారణమును జయించుట కొరకు కొన్ని ప్రత్యేక పాపములను వారిపై మోపు చట్టము వారికి కావలసియున్నది. ఆ పనికి మోషే ధర్మశాస్త్రము తగియున్నది (రోమా 3:19, 20). ప్రజల పాపములను ఒప్పుకొనజేయు చట్టము క్రింద జీవించుట యొక్క సమస్యను అపొస్తలుడైన పౌలు వివరించినాడు; అయినప్పటికి, ఇలాంటి చట్టము ఇశ్రాయేలీయులకు ఎందుకు అవసరమై యున్నదో కూడ పౌలు వివరించియున్నాడు (రోమా 7:14-20). వారు పాపులైనప్పటికి, ధర్మశాస్త్రము వారికి దానిని గురించి చెప్పువరకు అది వారికి తెలియ లేదు (రోమా 7:7, 8).

"వారు విశ్వాసము ద్వారా జీవించిరి," అని దేవుని వాక్యము సాక్ష్యమిచ్చుటను బట్టి, కొందరు ఇశ్రాయేలీయుల హృదయములు, మనస్సులలో నివసించిన దేవుని రాజ్యసంస్కృతి లేక జీవము మనకు తెలుసు. దేవుడు నియమించిన ఆజ్ఞను యెహోషువ నెరవేర్చిన తరువాత, "ఆలాగైతే మీ మధ్యనున్న అన్యదేవతలను తొలగద్రోసి, ఇశ్రాయే లీయుల దేవుడైన యెహోవాతట్టు మీ హృదయమును త్రిప్పుకొననుడని" యెహోషువ 24:23 ప్రజలకు సవాలు విసిరినాడు. ప్రజలు మేము చేస్తామని చెప్పినప్పటికి, వారె ప్పటికి చేయక, పూర్తిగా విడిచిపెట్టినారు. ఇశ్రాయేలు జాతియొక్క లోటుపాట్లను తెలుపు సంగతులు కొన్ని క్రిందివ్వబడినవి:

యెహోషువ 24:31. "యెహోషువ దినములన్నిటను యెహోషువ తరువాత ఇంక బ్రతికి యెహోవా ఇశ్రాయేలీయుల కొరకు చేసిన క్రియలన్నిటిని ఎరిగిన పెద్దల దినము లన్నిటను ఇశ్రాయేలీయులు యెహో వాను సేవించుచు వచ్చిరి."

న్యాయాధి. 2:10, 11. "ఆ తరువాత వారందరు తమ పితరుల యొద్దకు చేర్చబడిరి. వారి తరువాత యెహోవానైనను ఆయన ఇశ్రాయేలీయుల కొరకు చేసిన కార్యములైనను ఎరుగని తరమొకటి పుట్టగా ఇశ్రాయేలీయులు యెహోవా కన్నుల యెదుట కీడుచేసి, ఐగుప్తు దేశములో నుండి వారిని రప్పించిన తమ పితరుల దేవుడైన యెహోవాను విసర్జించి బయలు దేవతలను పూజించిరి."

న్యాయాధి. 2:20-22. "కాబట్టి యెహోవా కోపాగ్ని ఇశ్రాయేలీయుల మీద మండగా ఆయన ఈలాగు సెలవిచ్చెను ఈ ప్రజలు నామాట వినక, వీరి పితరులతో నేను చేసిన నిబంధనను మీరుదురు. గనుక నేను నియమించిన విధి ననుసరించి వారి పితరులు నడిచినట్లు వీరును యెహోవా విధిననుసరించి నడుచుదురో లేదో ఆ జనము వలన ఇశ్రాయేలీయులను శోధించుటకై యెహోషువ చనిపోయిన కాలమున శేషించిన జనులలో ఏ జనమును వారి ఎదుటనుండి నేను వెళ్ళగొట్టను."

న్యాయాధి. 2:16. "ఆ కాలమున యెహోవా వారి కొరకు న్యాయాధిపతులను పుట్టించెను. వీరు దోచుకొనువారి చేతిలో నుండి ఇశ్రాయేలీయు లను రక్షించిరి."

పై లేఖనములలోని చర్యలు ఇశ్రాయేలీయుల చరిత్ర గమనమయినవి. దేవుని నిబంధన పాటించుటలో వారు తప్పిపోయి నారు. దేవుడు రక్షించు తన శక్తిని నిలిపివేసి నాడు. వారి శత్రువులు వారికి విరోధముగా లేచినారు; ఇశ్రాయేలీయులు దేవునికి మొఱ్ఱపెట్టుకొన్నారు. వారి కొరకైన దేవుని ప్రేమ మరియు కాలము సంపూర్ణమైనప్పుడు క్రీస్తును పంపించు ఆయన ప్రణాళిక, వారి శత్రువులను తరిమి వేయుటకు తన శక్తిని వినియోగించునట్లు దేవుని కదిలించినది. ఈ "లోటుపాట్ల" పరిస్థితి, వారెలా ఉండాలని దేవుడు కోరుకొనినాడో ఇశ్రాయేలు జాతి అలా ఉండుటలో తప్పిపోవుటకు కారణమైనది. వారి భూమిని కాపాడుటకు ఆయన కొందరు విశ్వాసము,

ధైర్యములుగల స్త్రీ, పురుషులను ఎన్నుకొనుట కొనసాగించినాడు (న్యాయా. 4:4, 9; 6:12). కొంత కాలము తరువాత ప్రవక్తలను ఉపయోగించుట ద్వారా దేవుడు ఎక్కువ మందిని తన నియంత్రణలోనికి తీసికొనినాడు.

1 సమూ. 3:1. "బాలుడైన సమూయేలు ఏలీ యెదుట యెహోవాకు పరిచర్య చేయు చుండెను. ఆ దినములలో యెహోవా వాక్కు ప్రత్యక్షమగుట అరుదు, ప్రత్యక్షము తరచుగా తటస్థించుట లేదు." 1 సమూ. 3:20, 21 చూడండి.

1 సమూ. 8:6, 7. "మాకు న్యాయము తీర్చుటకై రాజును నియమింపుమని వారు అనినమాట సమూయేలు దృష్టికి ప్రతికూలముగా ఉండెను గనుక సమూయేలు యెహోవాకు ప్రార్థన చేసెను. అందుకు యెహోవా సమూ యేలునకు సెలవిచ్చిన దేమనగా-జనులు నీతో చెప్పిన మాటలన్నిటి ప్రకారము జరిగింపుము; వారు నిన్ను విసర్జింపలేదుగాని తమ్మును ఏలకుండ నన్నే విసర్జించియున్నారు."

దేవుడు రాజులను దీవించి, ఇతర నాయకులను ఉపయోగించుకొనినట్లుగా వారిని ఉపయోగించుకొనెను. వారు ఆయన నిబంధనల నందలి ధర్మములను అను సరించినప్పుడు ఆయన వారిని ఎన్నుకొనినాడు. తన ప్రజలను నడిపించుటకు దేవుడు ఎల్లప్పుడు "శ్రేష్ఠులలో అతి శ్రేష్ఠుల" కొరకు చూస్తున్నాడు. అయినప్పటికి మొదటి రాజైన సౌలు విషయములలో మాకవసరము అని వారనుకొన్నటువంటి రాజును వారికిచ్చినాడు. దేవుడు, రెండవ రాజైన దావీదును వారి వాస్తవ అవసరతలకు తగినట్లుగా ఇచ్చినాడు. దేవుడు రాజులకు ఇచ్చిన అధికారము "వారిలో వారు" తమ్మును తాము గొప్ప చేసికొనుటకు కాదు. దేవుడు అప్పుడు, ఇప్పుడు, ఎల్లప్పుడు "సర్వాధిపతి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునైయున్నాడు" 1 తిమోతి 6:15. అయితే, ఇశ్రాయేలీయులు, లోకమునకు దేవుని సువార్తీకరణ సాధనముకంటె అధికులు ప్రతి ఇశ్రాయేలీయుని ఆత్మను రక్షించుటకు దేవుడు పనిజేస్తున్నాడు. ఆయన మార్పులేనివాడు (యాకోబు 1:17). దావీదు చేసినట్లుగా, ఆయన "యెవడును నశింప వలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచున్నాడు" (2 సమూ. 12:13; 2 పేతురు 3:9).

ఇశ్రాయేలు జాతిలో దేవుని రాజ్యపు, ఆయన కథ యొక్క ముఖ్యాంశాములు క్రిందివ్వబడినవి:

2 సమూ. 7:12-16. "నీ దినములు సంపూర్ణములగునప్పుడు నీవు నీ పితరులతో కూడ నిద్రించిన తరువాత నీ గర్భములో నుండి వచ్చిన నీ సంతతిని హెచ్చించి, రాజ్యమును అతనికి స్థిరపరచెదను. అతడు నా నామ ఘనత కొరకు ఒక మందిరమును కట్టించును; అతని రాజ్య సింహాసనమును నేను నిత్యముగా స్థిరపరచెదను."

దేవుడు ఏర్పాటు చేసిన జాతిని అభివృద్ధి పరచుటలో ఆయనతో సహకరించు టకు; తనకున్న విశ్వాసము, ధైర్యమునుబట్టి దేవుడు దావీదును ఆశీర్వాధించినాడు. "దేవుని ఇశ్రాయేలు" అయిన దేవుని ప్రజలపై రాజు ఇప్పుడు పరిపాలిస్తున్నాడు. క్రీస్తు అనబడిన నజరేయుడైన యేసు, పరిశు ద్ధ జన్మ ద్వారా దేవుడు దావీదుతో చేసిన వాగ్దానము నెరవేర్చబడినది (లూకా 1:28-33; అపొ. కార్య. 2:32-36; 5:31; గలతీ. 6:16).

అబ్రాహాము సంతానము మరియు దేవుని రాజ్యముతో వారికున్న సంబంధమును గూర్చిన మిగిలిన కథ, సింహాసనముపై ఉన్న రాజు దగ్గర నుండి (అనేక సందర్భము లలో) చెప్పబడినది. ఇది, పది గోత్రికులు అష్షూరీయుల ద్వారా, చివరిగా యూదులు బబులోను వారి ద్వారా చెరకు కొనిపోబడు వరకు కొనసాగినది. యూదులను యెరూష లేమునకు మరియు దాని పరిసర ప్రాంతములకు తిరిగి తీసికొని వచ్చుటకు, ఎజ్రా, నెహెమ్యా మరియు ఇతర ధైర్యముగల విశ్వాస ప్రజలను దేవుడు వాడుకొనినాడు.

1 రాజులు 8:12, 13. "సొలొమోను దానిని చూచి గాఢాంధకారమందు నివాసము చేయుదునని యెహోవా సెలవిచ్చియున్నాడు; నీవు నివాసము చేయుటకు నేను మందిరమును కట్టించియున్నాను; సదా కాలము అందులో నీవు నివసించుటకై నేనొక స్థలమును ఏర్పరచి యున్నాను."

1 దిన. 29:23. "అప్పుడు సొలొమోను తన తండ్రియైన దావీదునకు మారుగా యెహోవా సింహాసనమందు రాజుగా కూర్చుండి వర్ధిల్లుచుండెను. ఇశ్రాయేలీయు లందరు అతని ఆజ్ఞకు బద్ధులైయుండిరి."

1 రాజులు 11:9-11. "ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా అతనికి రెండు మారులు ప్రత్యక్షమై-నీవు ఇతర దేవతలను వెంబడింపవలదని అతనికి ఆజ్ఞాపించినను సొలొమోను హృదయము ఆయన యొద్దనుండి తొలగి పోయెను. యెహోవా అతని మీద కోపగించి సెలవిచ్చిన దేమనగా-నేను నీతో చేసిన నా నిబంధనను కట్టడలను నీవు అనుసరించకపోవుట నేను కనుగొనుచున్నాను. గనుక ఈ రాజ్యము నీకుండ కుండ నిశ్చయముగా తీసివేసి నీ దాసుని కిచ్చెదను."

1 రాజులు 12:16, 17. "కాబట్టి ఇశ్రాయేలు వారందరను రాజు తమ విన్నపమును వినలేదని తెలిసికొని రాజుకీలాగు ప్రత్యుత్తర మిచ్చిరి-దావీదులో మాకు భాగమేది? యెష్షయి కుమారుని యందు మాకు స్వాస్థ్యము లేదు ఇశ్రాయేలు వారలారా, మీమీ గుడారములకు పొవుడి; దావీదు సంతతి వారలారా, మీ వారిని

మీరే చూచు కొనుడి అని చెప్పి ఇశ్రాయేలువారు తమ గుడారములకు వెళ్ళి పోయిరి. అయితే యూదా పట్టణములలో ఉన్న ఇశ్రాయేలు వారిని రెహబాము ఏలెను."

1 రాజులు 12:25. "తరువాత యెరొబాము ఎఫ్రాయిము మన్యమందు షెకెమను పట్టణమును కట్టించి అచ్చట కాపురముండి అచ్చట నుండి బయలుదేరి పెనూయేలును కట్టించెను."

2 రాజలు 17:5, 6. "అష్షూరు రాజు దేశమంతటి మీదికిని షోమ్రోను మీదికిని వచ్చి మూడు సంవత్సరములు షోమ్రోనును ముట్టడించెను. హోషేయ ఏలుబడిలో తొమ్మిదవ సంవత్సరమందు అష్షూరు రాజు షోమ్రోను పట్టణమును పట్టుకొని ఇశ్రాయేలు వారిని అష్షూరు దేశములోనికి చెరగొనిపోయి, గోజాను నది దగ్గరనున్న హాలహు హాబోరు అను స్థలములందును మాదీయుల పట్టణములలోను వారిని ఉంచెను."

2 రాజులు 25:1. "అతని ఏలుబడిలో తొమ్మిదవ సంవత్సరమందు పదియవ మాసము పదియవ దినమందు బబులోను రాజైన నెబుకద్నె జరును అతని సైన్యమంతయును యెరూషలేము మీదికి వచ్చి దానికెదురుగా దిగి దాని చుట్టును ముట్టడి దిబ్బలు కట్టిరి."

ఎజ్రా 1:5. "అప్పుడు యూదా పెద్దలును, బెన్యామీనీయుల పెద్దలును, యాజకులును లేవీయలును, ఎవరెవరి మనస్సును దేవుడు ప్రేరేపించెనో వారందరు వారితో కూడుకొనివచ్చి, యెరూష లేములో ఉండు యెహోవా మందిరమును కట్టుటకు ప్రయాణ మైరి."

భౌతిక ఇశ్రాయేలు యొక్క దేవుని కథను గూర్చి మనము తెలిసికొనవలసిన ముఖ్యాంశములు ఇవి. వ్యక్తిగత వృత్తాంతములు చదువుటకు అవి సంక్షేపముగా పనిచేయవచ్చును. మనము పాతనిబంధన చదువుచుండగా కథాంశమును గూర్చి మనము స్పష్టమైన దృశ్యము కలిగియుండవలెను. దేవుడు కథానాయకుడు సాతాను విరోధి. సాతాను మరణాధికారమునుండి తాను సృజించిన ప్రజలను దేవుడెలా విడిపించి నాడనేది కడపటి ఘట్టము (హెబ్రీ 2:14, 15). పాత నిబంధన కథలో ఈ ఘట్టమునకు ముగింపును మనము కనుగొనలేము. యెరూషములో దేవాలయమునందు ప్రధాన యాజకులు పెద్దల కొరకు, "ఫలములు ఫలించు" దృశ్యము నుండి అదే కథను ఎత్తిచూపుటకు యేసు ఉపమానమును ఉపయోగించినాడు. ఆయన సంక్షేప ప్రకటన:

మత్తయి 21:43. "కాబట్టి దేవుని రాజ్యము మీ యొద్దనుండి తొలగింపబడి దాని ఫలమిచ్చు జనులకియ్యబడునని మీతో చెప్పుచున్నాను."

ఇశ్రాయేలీయులు చెరకు తీసికొని వెళ్ళబడక మునుపు వారు రాజ్యముగా కాని ఫలములు ఫలించుటను గూర్చి వారిని హెచ్చరించుటకు యెషయా కూడ ఒక ఉపమానమును వాడినాడు.

యెషయా 5:7. "ఇశ్రాయేలీయుల వంశము సైన్యములకధిపతియగు యెహోవా ద్రాక్షతోట యూదా మనుష్యులు ఆయన కిష్టమైన వనము ఆయన న్యాయము కావలెనని చూడగా బలాత్కారము కనబడెను నీతి కావలెనని చూడగా రోదనము వినబడెను."

బైబిలు వృత్తాంతమును చదువుట కొరకు ఉన్న మూడు మెట్ల సూత్రములపై ఆధారపడి ఇశ్రాయేలు వంశము యొక్క భౌతిక కథను చదువవలెను. దేవుడు తన కథను చెప్పుటకు ఎన్నుకొనిన వ్యక్తిగత వృత్తాంతమును మనము చదువుతాము. అదే సమయములో "ఈ ప్రత్యేక కథలో దేవుడేమి చేయుచున్నాడు?" అను ప్రశ్నకు మనము జవాబు వెదకవలెను. ఆ తరువాత మనము అతి ప్రాముఖ్యమైన ప్రశ్న, పరలోక రాజ్యములోనికి "దేవుని కుమారులను తీసికొని వచ్చుటకు ఈ కథలో దేవుడు చేసినది ఎలా పనిచేస్తుంది?"